



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 2 మే 2025 పేజీలు 8

# ప్రధాని బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి

## హోం మంత్రి వంగలపూడి అనిత



**గన్నవరం, మే 01, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్న దేశ ప్రధాని మోడీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు తరలి రావాలని హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి మాట్లాడుతూ మే 2వ తేదీ అమరావతిలో జరిగే ప్రధాని కార్యక్రమానికి 5 లక్షల మందికి పైగా ప్రజల తరలివస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో ప్రధాని మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన అమరావతి ని తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టడంతో మరోసారి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించాల్సి వస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో మేటి రాజధానిగా

▪ 2లో



## ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పరీక్షకు హాజరు కానున్న 1801 మంది అభ్యర్థులు...

డీఆర్వో యం. లక్ష్మీ నరసింహం

వివరాలు 2లో





నెలలో మొదటి రోజునే..

## టంఛనుగా పింఛన్

• 2



# చారిత్రక ఘట్టానికి సర్వం సన్నద్ధం

ప్రణాళికల సమర్థ అమలుతోనే కార్యక్రమం విజయవంతం

వేసవి నేపథ్యంలో ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు, తాగునీరు, మజ్జిగ పాయింట్లు

అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనానికి పకడ్బందీ ఏర్పాట్లు

మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రూట్ అధికారులతో పాటు ప్రతి బస్సుకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జులు

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 01, మేజర్ న్యూస్ :** నవ్య రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన చారిత్రక ఘట్టానికి సర్వం సన్నద్ధమైన వేళ ప్రధాన ఘట్టంలో ప్రణాళికల సమర్థ అమలుద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అధికారులు సమన్వయంతో

2

(మొదటిపేజీ తరువాయి)

## ప్రధాని బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి

నిలవాల్సిన అమరావతిని వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో కక్షపూరితంగా వ్యవహరించి నాశనం చేసిందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ విధ్వంసానికి విసుగెత్తిన ప్రజలు చరిత్రలో తిరుగులేని మెజార్టీతో కూటమిన్ అధికారంలోకి తీసుకొచ్చారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి అమరావతి పనులను గాడిలో పెట్టిందన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రెండేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారన్నారు. అమరావతి వస్తున్న ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలకటం ద్వారా కృతజ్ఞతలు తెలపాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి సుమారు 20వేల మందికి పైగా ప్రజలు ప్రధాని సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అమరావతి నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రావడం తో పాటు పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఇటీవల నామినేటెడ్ కోటాలో పదవి పొందిన గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు ని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్రాణం హరిబాబు నాయుడు, చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, గొడ్డళ్ల చిన్నరమారావు, దయాల రాజేశ్వర రావు, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల గోపాల కృష్ణా, పొదిలి దుర్గారావు, బోడపాటి రవి, బొప్పన హరికృష్ణ, బండి వెంకట్రావు (నాని), గూడపాటి దుర్గాప్రసాద్, పొదిలి లలిత, నబీగాని కొండయ్య, గండికోట సీతయ్య, సాంబు, కొల్లా ఆనంద్, పట్టపు చంటి, నెక్కంటి శ్రీదేవి, సొంగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఆర్టీవో నాదెళ్ల శివరామకృష్ణ కోరారు. వేసవి సెలవుల నేపథ్యంలో పురిట గడ్డ శ్రీకృష్ణ సాయి మందిరంలో విద్యార్థు లకు కూచిపూడి నృత్యం, స్పోకెన్ ఇంగ్లీష్, లెక్కలు తదితర విజ్ఞాన అంశాలను నృత్యగురువు డి.మెహర్ నరసింహారావుచే శిక్షణ అందిస్తున్నారు. గురువారం శిక్షణా తరగతులను ప్రారంభించగా, పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో పాటు పలువురు విద్యార్థులు శిక్షణా తరగతుల్లో పాల్గొంటు న్నారు. పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి మాట్లాడుతూ, గ్రామపెద్దలు నాదెళ్ల శివరామకృష్ణ ఆధ్వర్యం లో వేసవి శిక్షణా తరగతులు జరుగుతుండటం ముదావహమనీ, విద్యాభి వృద్ధికీ, గ్రామాభివృద్ధికీ శివరామకృష్ణ సహకారం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలి



**కంచికచర్ల మే1మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలని ఎస్సై బి రాజు అన్నారు. పరిటాల ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మేడే సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై రాజు మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడపరాదని పేర్కొన్నారు.ఇంద్రసేన రథసారథి ఎన్టీఆర్ జిల్లా డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిన షేక్ కాజా, వేముల సహదేవ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకలలో పాల్గొన్న ఎస్సై ముందుగా ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మేడే జెండాను ఎస్సై ఆవిష్కరించడం జరిగినది.ఇటీవల పరిటాల గ్రామంలో డ్రైవర్ కే. నరసింహారావు కు ప్రమాదం వాటిల్లగా వారి స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబానికి అసోసియేషన్ నాయకులు షేక్ కాజా వేముల సహదేవరావు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు షేక్ కాజా వేముల సహదేవరావు మాట్లాడుతూ మా డ్రైవర్లకు క్లీనర్స్ కు ఈ సంఘం ఎల్లవేళలా అండగాఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జాయింట్ సెక్రెటరీ దున్న సురేష్ ఉపాధ్యక్షులు వేముల రామారావు ట్రెజరర్ ఎస్ కే జానీ సైదా కమిటీ మెంబర్స్. డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్ 1మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పరీక్షకు హాజరు కానున్న 1801 మంది అభ్యర్థులు...**

**డీఆర్వో యం. లక్ష్మీ నరసింహం**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 01, మేజర్ న్యూస్ :** ఈనెల మూడవ తేది నుండి 9వ తేదీ వరకు 7రోజుల పాటు నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు చేయవలసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో ఎం లక్ష్మీ నరసింహం నగరంలోని కలెక్టరేట్ ఆయన చాంబర్లో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఏపీపీఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1.కేఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పడమటలంక, బెంజ్ సర్కిల్. 2. బిఎస్ఆర్కే మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, బిఎస్ఆర్ కే కాంప్లెక్స్,జమ్మి చెట్టు సెంటర్ మొగల్రాజపురం. 3.గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా వన్ టౌన్. 4. సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్ పేట,5. బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్. 6. కెవిఆర్ జూనియర్ కళాశాల, మసీద్ స్ట్రీట్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ భవానిపురంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీక్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని 9:45 నిమిషాల వరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విధ్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సదుపాయాలు కల్పించి సిద్ధంగా ఉంచాలని డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహ అధికారులను ఆదేశించారు.

# చారిత్రక ఘట్టానికి సర్వం సన్నద్ధం





(మొదటిపేజీ తరువాయి)

పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శుక్రవారం గౌరవ ప్రధానమంత్రి హాజరయ్యే కార్యక్రమానికి గత పదిహేను రోజుల నుంచి పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని.. ఈ ప్రణాళికలను చివరివరకు సరైన విధంగా అమలు చేయడంలో సమర్థత చూపాలన్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కార్యక్రమానికి హాజరుకానున్నారని ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వేసవి నేపథ్యంలో ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు, తాగునీరు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బస్సులోనూ మెడికల్ కిట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటివి అందుబాటులో ఉంటాయన్నారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరే బస్సులు వేదిక వద్దకు సరైన సమయానికి చేరుకొని, తిరిగి విజయవంతంగా గమ్యస్థానాలకు చేరుకునే విషయంలో రూట్ అధికారులు, జిల్లాస్థాయి నోడల్ అధికారులు అయిన జిల్లా వ్యవసాయ అధికారి, డీఆర్డీఏ పీడీ, డ్వామా పీడీ, యూసీడీ పీవో నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. బస్సు పాయింట్లు, రూట్లు, ట్రాన్సిట్ పాయింట్లు, ఫుడ్ పాయింట్లు, పార్కింగ్ పాయింట్లు తదితరాలపై పూర్తి అవగాహనతో ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అంతకుముందు కలెక్టర్ లక్ష్మీశ.. వారధి, ప్రకాశం బ్యారేజీ, వెస్ట్ బైపాస్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, ఏర్పాట్లను పరిశీలించారు.

# నెలలో మొదటి రోజునే.. టంఛనుగా పింఛన్

**రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పింఛనుదారులకు ప్రతి నెల మొదటి రోజునే ఠంచనుగా పింఛన్లను అందించి ఆర్థిక భద్రత కల్పిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి నగరంలోని 41వ డివిజన్ రాజీవ్ నగర్, అదేవిధంగా సుల్తానగరం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి పింఛన్లు అందించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పింఛన్ల కార్యక్రమానికి నాడు శ్రీకారం చుట్టారని, దానికి కొనసాగింపుగా 2014 - 2019 టీడీపీ ప్రభుత్వ పరిపాలన కాలంలో రూ.200 ల పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2 వేలకు పెంచిన ఘనత నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పింఛనుదారులను ఆర్థికంగా ఆదుకుందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.15 వేలు పింఛన్ అందించి వారి జీవితాలకు అండగా నిలబడిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 64 లక్షల మందికి ప్రతి నెల ఒకటవ తేదీనే ఇంటింటికి పింఛను అందిస్తున్నామని, అదేవిధంగా మచిలీపట్నం నియోజకవర్గంలో దాదాపుగా 30 వేల పింఛన్దారులకు ప్రతి నెలా వారి చేతికి సకాలంలో అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి నెల మొదటి రోజునే నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రతి సంవత్సరం పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.33 వేల కోట్లను వెచ్చిస్తోందని అన్నారు.

**రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణం:**

ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ నుంచి విడిపోయిన అనంతరం హైదరాబాద్ రాజధానిగా పరిపాలన సాగించామని, అయితే 2014లో రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని లేకపోవడంతో రాష్ట్రానికి భౌగోళికంగా మధ్యలో రాజధాని నిర్మాణం నిర్మించాలనే లక్ష్యంతో కృష్ణా గుంటూరు జిల్లాల మధ్య రాజధాని నిర్మాణానికి అప్పటి టీడీపీ ప్రభుత్వ హయంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేత శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాజధాని నిర్మాణాన్ని విస్మరించిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని పునర్నిర్మాణానికి అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి దేశ ప్రధాని రేపు శుక్రవారం అమరావతికి రానున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రాజధాని నిర్మాణాన్ని అమరావతిలో చేపట్టారని, రాజధాని నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. చరిత్రలో నిలిచిపోనున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి ఒకరు హాజరై దేశ ప్రధానికి స్వాగతం పలకాలని కోరారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అంగవైకల్యం కలిగిన వారికి రూ.6 వేలు, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను సకాలంలో అందిస్తూ ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. నెలలో మొదటి తేదీనే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్ అందించి వారి కళ్ళల్లో సంతోషాన్ని నింపుతోందని, పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు మంత్రితో పాటు ఉన్నారు.

## నాగాయలంక క్షిపణి కేంద్రంలో రూ.1,500 కోట్లతో పనులకు వర్చువల్ శంకుస్థాపన శుభ పరిణామం

### క్షిపణి కేంద్రం ద్వారా రూ.ఇరవై వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి రెండో తేదీ శుక్రవారం రాష్ట్రానికి వస్తున్న భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాగాయలంక (గుల్లలమోద) క్షిపణి పరీక్ష కేంద్రంలో రూ. 1,500 కోట్లతో చేపట్టే పనులకు కూడా వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్న శుభ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. గురువారం అవనిగ డ్డలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ఒక మైలు రాయి అని అభివర్ణించారని తెలిపారు. నాగాయలంకలో వస్తున్న ఈ ప్రాజెక్టు డీ.ఆర్.డీ.ఓ సామర్థ్యానికి ఒక గీటురాయిగా నిలవబోతున్న దన్నారు. పొరుగు దేశంతో మనకు ఏర్పడుతున్న చికాకుల నేపథ్యంలో మన దేశ రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవడానికి ఈ క్షిపణి కేంద్రాలు ఎంత గానో తోడ్పడతాయని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. ఆ విధంగా ఈ ప్రాంతంలో గల నాగాయలంక దేశ రక్షణలో ఒక కీలక పాత్ర పోషించడా నికి సన్నద్ధం కావడం తామందరికీ సంతోషదాయకమే కాక గర్వకారణం గానూ నిలుస్తుందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభు త్వం ఏర్పడిన వెంటనే వారు ప్రత్యేక శ్రద్ధాసక్తులతో కృషి చేసి సాధించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నవ్యాంధ్రప్రదేశ్ కు తలమానికంగా దివిసీమను నిలబెట్టనున్న డీఆర్డీవో ప్రాజెక్టు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** డీఆర్డీవో నాగాయలంక మండలం గుల్లలమొదలో నిర్మించనున్న క్షిపణి పరీక్షా కేంద్రం దివిసీమ ను నవ్యాంధ్రప్రదేశ్ కు తలమానికంగా నిలబెట్టే ప్రాజెక్టు అని ఎన్నారై పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నేత బొబ్బా గోవర్ధన్ అన్నారు.. గురువారం అవనిగడ్డలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డీఆర్డీవో క్షిపణి పరీక్షాకేంద్రం ద్వారా స్థానికంగా యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాబోయే అయిదేళ్లలో దాదాపు 26000 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రావడంతో పాటు పలు అనుబంధ పరిశ్రమలకు అవకాశాలు మెరుగుపడతాయన్నారు.. దివిసీమ అభివృద్ధికి ఎంతగానో ఉపకరించే క్షిపణి పరీక్ష కేంద్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు, ప్రధాని నరేంద్ర మోడీలకు గోవర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.. అణు శాస్త్రవేత్తగా ఎడ్లంక వాసి పద్మశ్రీ మైనేని హరిప్రసాద్ దివి ప్రాంత ఖ్యాతిని విశ్వ వ్యాపితం చేస్తే ఇప్పుడు డీఆర్డీవో ప్రాజెక్టు దివి సీమ ఖ్యాతిని ప్రపంచ రక్షణ రంగంలో సుస్థిరం చేయగలదని గోవర్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుడ్లవల్లేరు సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక వైయస్సార్ బ్రిడ్జి వద్ద గుడ్లవల్లేరు మండల సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ ధనశ్రీ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయితీ, బిల్డింగ్ వర్కర్స్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర సభ్యులు మద్దాల జగన్, అంగన్వాడీ మండల అధ్యక్షురాలు కొడాలి అమ్మాజీ, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాంచారమ్మ, రమాదేవి, ఆశా వర్కర్స్ కనుకుర్తిపూడి చందన, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళలు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఓం జీసస్ అల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కామధేను ఆటోమొబైల్స్ కొల్లిపర పార్థసారథి, అనసూయల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోట్రు కోటేశ్వర రావు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గోట్రు నాగబాబు పాల్గొన్నారు.

# పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా





### పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

### సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 01, మేజర్ న్యూస్ :** పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత ఏర్పడుతోందని.. పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం సీసీఎల్ఏ జయలక్ష్మి అధికారులతో కలిసి విజయవాడ తూర్పు నియోజకవర్గం, వార్డు సచివాలయం-82 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయం పరిధిలో 294 పెన్షన్లు ఉండగా.. ఎం.శ్రీను, బి.భూలక్ష్మి (దివ్యాంగ పెన్షన్లు), వై.వెంకటేశ్వరమ్మ, దుర్గా భవాణి (విడో పెన్షన్లు)లకు పెన్షన్లు అందించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గాలు, మండలస్థాయి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతోందని తెలిపారు. సీసీఎల్ఏ వెంట యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

### పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమాయానికి అందుతోందా?

ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్లో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమాయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అం టూ లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ. 98.14 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాలకు అను గుణంగా సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేయడం, నూరు శాతం అక్షరాస్యత, తలసరి ఆదాయాన్ని గణనీయంగా పెంచడం, ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రోత్సహించడం.. ఇలా పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం

### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు మే 01 మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు లోని గాంధీనగర్ లో గురువారం ఉదయం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురి ఇళ్ళకు స్వయంగా వెళ్లి పింఛను అందజేసి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టింబర్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల మే 1 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో వడ్డే పూర్ణ - సంధ్యారాణి దంపతులచే నూతనంగా ఏర్పాటు చేసిన టింబర్ డిపోను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గ ం ం ం వా ం ం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన పూజ నిర్వహించి అనంతరం సామిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నూతన వ్యాపారం ఏర్పాటుచేసిన పూర్ణ - సంధ్యారాణి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, వడ్డే సుభాష్ చంద్రబోస్, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

**పెదపారుపూడి మే 01 మేజర్ న్యూస్ :** మన రాజధాని అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నాయకులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో ఉన్న ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని మూలన పెట్టిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక తిరిగి రాజధాని పనులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు విచ్చేస్తున్న ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికి, మన రాజధాని భవిష్యత్ తరాలకు వినియోగపడేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో జన సమీకరణ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. మండల తెలుగుదేశం పార్టీ



అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, సాగర్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, జన సమీకరణ కోసం ప్రత్యేకంగా నియమితులైన శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, కూచిపూడి సుబ్బయ్య లతోపాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్ఛార్జ్ బండి రామకృష్ణను సత్కరించిన కొల్లు, కొనకళ్ల



మచిలీపట్నం మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా నియమితులైన మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జ్ బండి రామకృష్ణను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంచలంచలుగా ఎదిగిన నాయకుడు బండి రామకృష్ణ అని కూటమి ధర్మానికి కట్టుబడి జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జిగా పార్లమెంటు ఎన్నికల నిర్వహణ కార్యదర్శిగా పార్టీ కూటమి అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశారని తెలిపారు. కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా రైతులకు సేవ చేసే చక్కటి అవకాశాన్ని కూటమి ప్రభుత్వం బండి రామకృష్ణకు కల్పించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.రామకృష్ణ ఆ పదవికి వన్నెతెస్తారని వారు అభిలాషించి తమ సహకారం తో పాటు ప్రభుత్వపరంగా కావలసిన సహకారాన్ని అందిస్తామని రైతు సంక్షేమం కొరకు పాటుపడాలని కోరారు.రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మీ అందరి సహకారంతో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతు యొక్క సాధక బాధలు తెలుసునని, రైతుకు లాభసాటి గా ధరలు ఉండేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.అభినందనలు తెలిపిన రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు వివిధ హోదాలో ఉన్న కూటమి ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గ్రామ దేవత గంగానమ్మ వార్షికోత్సవ వేడుకలు





పెదపారుపూడి మే 1 మేజర్ న్యూస్: మండల పరిధిలోని భూషణగుళ్ళ గ్రామంలో గ్రామ దేవత గంగానమ్మ తల్లి 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున సంపంగి శ్రీకాంత్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామ ఆడపడుచులు వారి కుటుంబ సభ్యులతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది చేస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు, వారి ఆడపడుచులే కాక వివిధ శాఖల అధికారులు, పలువురు మీడియా ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఫార్మర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం



నందిగామ మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ సెంటర్‌లో గురువారం ఫార్మర్స్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో యలమంచి సుధీర్ బాబు పర్యవేక్షణలో శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కోటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ప్రమాదంపై రాజకీయం సిగ్గు చేటు

**ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చర్యలకు ఆదేశించారు**

**ప్రకృతి వైపరీత్యాలపై ద్వారా జరిగే ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దు**

**మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : సింహాచలం దేవస్థానం వద్ద చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదాన్ని రాజకీయం చేయడం దుర్మార్గమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ... సింహాచలంలో గోడ కూలి మరణించిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. మంత్రులు అధికారుల్ని ఘటనా స్థలానికి పంపించి బాధితులకు భరోసా కల్పించారు. ఇప్పటికే మృతులకు పరిహారం కూడా ప్రకటించాం. ప్రకృతి వైపరీత్యం కారణంగా జరిగిన ప్రమాదంపై ప్రతిపక్ష నాయకులు రాజకీయ విమర్శలు చేయడం దుర్మార్గం... విపత్తులు జరిగినపుడు ప్రజలకు అండగా నిలవాలి. అంతే గాని.రాజకీయ విమర్శలు చేయడం తగదు. ప్రమాదంపై విచారణ కమిటీ ఏర్పాటు చేశాం. గోడ నిర్మాణంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై, బదులైన అధికారులపైనా చర్యలు ఉంటాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఘనంగా మేడే వేడుకలు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16వ డివిజన్ ఐదు రోడ్డు సెంటర్ లోను, నవచైతన్య మచిలీపట్నం ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.చికాగో నగరంలో శ్రామికుల శ్రమదోపిడి నియంత్రణ కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్స్ కి నివాళులర్పించారు.రెండు యూనియన్ల గౌరవ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, మచిలీపట్నం టౌన్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు ఎల్ఐసి విశ్రాంత డెవలప్మెంట్ ఆఫీసర్ పేర్ని సుబ్రహ్మణ్యం పెట్రోల్ బంక్ యజమాని రమేష్, ఎమరాల్డ్ బ్యాటరీ ఏజెంట్ రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 55 మంది మెకానిక్ లకు గుర్తింపు కార్డులను లంకిశెట్టి బాలాజీ అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ పరంగా అర్హులైన మెకానిక్ లకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ అందించడానికి రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 10 లక్షల మంది మెకానిక్ లు ఉన్న ఆంధ్రప్రదేశ్లో మెకానికల్ సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సుబ్బారావు కోరారు. చలరాస్తా సెంటర్లో జరిగిన ఆటో యూనియన్ వర్కర్ల సమావేశంలో లంకిశెట్టి బాలాజీ, ట్రాఫిక్ ఎస్.ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిదానంగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ఇన్సూరెన్స్ ఫోర్సులో ఉండాలని, అపరిచితుల నుండి వాహనాలు కొనుగోలు చేయకూడదని తెలియజేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్యా చెల్లదని తెలియజేశారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి పిట్టు భాగ్యారావు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎర్రజెండాను లంకిశెట్టి బాలాజీ ఆవిష్కరించారు. అనంతరం మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు తాడేపల్లి రమేష్ ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.



## కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ నెట్టెంరఘురాంను కలుసుకున్న గోపు సత్యనారాయణ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మాజీ మంత్రి నెట్టెం రఘురాంను గురువారం కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా 'గోపు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో విశిష్ట కృషిచేసిన రఘురాం కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు తగిన గుర్తింపు ఇచ్చారన్నారు. టీడీపీలో కష్టపడే వారికి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి నాయకులుగా తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందని అన్నారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు వేముల శివాజీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, తెలుగు రైతు టౌన్ సెక్రటరీ బడే రమణ కలిసి వారిని సముచిత రీతిలో సత్కరించారు.

## సత్యసాయి సమితి సేవలు ప్రశంసనీయం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి సేవలు ప్రశంసనీయం అని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం, సత్య సాయి సేవా సమితి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యములో శుక్రవారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ మంది విద్యనభ్యసిస్తునందున ఇలాంటి వైద్య శిబిరాలు చాలా ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కార్యదర్శి ఆంజనేయులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మచిలీపట్నం శాఖ అధ్యక్షులు డా శివప్రసాద్ లు ప్రసంగించారు. ఆచార్య మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా శేషారెడ్డి, డా కవిత, డా సుజయ్, పలువురు వైద్య నిపుణులు, సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బండి రామకృష్ణను సన్మానించిన బీజేపీ నాయకులు



మచిలీపట్నం మేజర్ న్యూస్: జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణకి కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా నియామకం అయిన శుభ సందర్భంగా, గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందన తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు కృష్ణ జిల్లా నాయకులు తోట రంగనాథ్ చలమల శెట్టి రామకృష్ణ వేములపల్లి వెంకటరమణ పంతం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరిని సత్కరించిన పాపారావు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావును రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్& డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మర్యాదపూర్వ కలిసి అభినందనలు తెలిపారు. గురువారం స్థానిక ఎనిమిదవ వార్డులోని కొల్లూరి గృహానికి విచ్చేసిన పాపారావు మార్కెట్ యార్డ్ చైర్మన్‌ఎగా ఎంపికైన వెంకటేశ్వరరావు కలిసి శాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నేతలు అంధ్రాజు శ్రీనివాసరావు, చిలకలపూడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఘటన బాధాకరం



### దోషులపై చర్యలు తీసుకోవాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సింహాచలంలో గోడకూలి మరణించిన 8మంది భక్తులకు నివాళులు అర్పిస్తూ, ఈ దుర్ఘటనకు కారకులైనా వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి చిన్న విషయానికి స్పందించే సనాతన వాదులు హిందూ సంఘాలు ఈ ఘటనపై ఇప్పటివరకు స్పందించకపోవడం విచారకరమని, ప్రభుత్వం సైతం ఎందుకు సరిగ్గా స్పందించలేదని నిలదీశారు. కొత్తగా నిర్మించిన గోడ పడిపోవడం ఏంటని అదే ప్రధాన ఆలయం అయితే ఇంకెంత ప్రాణ నష్టం జరుతుందో ఆలోచించాలని అన్నారు. చనిపోయిన హిందూ భక్తుల విషయంలో హిందూ సంఘాలు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఇంతమంది చనిపోతే ఒక్క హిందూ సంఘం వారు కూడా వారికి కనీస నివాళి అర్పించలేదంటే ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. చిన్న చిన్న విషయాలపై అపచారమంటూ స్పందించే సంఘాలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీశారు. హిందూ సంఘాల్లోని ఈ నైరాశ్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని గోవర్ధన్ అన్నారు. చనిపోయిన భక్తుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గోవర్ధన్ కోరారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయండి



**పామర్రు మే 1 మేజర్ న్యూస్ :** మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 2వ తేదీన మన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పునః ప్రారంభానికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిజెపి పార్టీ పామర్రు మండల అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ కోరారు. గురువారం పామర్రు మండల పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సమన్వయంతో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి రాజధానికి అవసరమైన వనరులను సమకూర్చడమే కాకుండా పంచాయతీ రోడ్ల నుంచి జాతీయ రహదారుల నిర్మాణం వరకు రాష్ట్రంలో అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున సహకరిస్తోందన్నారు. అంతే కాకుండా ఎన్నో మౌలిక వనరుల అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పామర్రు మండల మాజీ అధ్యక్షులు యార్లగడ్డ రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు ముదునూరు కమలకుమారి, ప్రవీణ్ రాజు, ఉరిమి శ్రీకాంత్, యువ మోర్చా హనుమాన్, సోషల్ మీడియా రామిరెడ్డి, కిసాన్ మోర్చా పొట్లూరి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణ తమ ప్రభుత్వ ధ్యేయం



**పామర్రు మే 1 మేజర్ న్యూస్ :** కార్మికుల హక్కులను పరిరక్షించే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సెంటర్లో ఆటో యూనియన్ స్టాండ్ వద్ద జరిగిన మేడే వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు కార్మికులు, శ్రామికుల నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అంటూ ఆనాడు ప్రకటించారని, నేటికీ అదే సిద్ధాంతాన్ని తమ పార్టీ కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కృషి చేస్తోందన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి మూల స్తంభాలు కార్మికులేనని, అటువంటి వారిని సంరక్షించుకోవడం తమ బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. కార్మికులకు ఎటువంటి కష్టమొచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తొలుత ఆటో స్టాండ్ వద్ద ఆటో యూనియన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కుమార్ రాజా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పామర్రు సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ స్వయంగా మోటార్ సైకిల్ నడపడం విశేషం.

# వాడవాడలా అరుణ పతాకం రెపరెపలు








**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమలో వాడవాడలా అరుణ పతాకం రెపరెపలాడింది. 139వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకుని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రాజీవ్ సెంటర్ ఆటో స్టాండ్ వద్ద జరిగిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొని అరుణ పతాకాన్ని ఎగరేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ లను ఘనంగా సత్కరించారు. కళ్యాణ మండపం వద్ద భవన కార్మికులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు మజ్జిగ పంపిణీ చేశారు. విఘ్నేశ్వర కార్పెంటర్స్ వెల్ఫేర్ యూనియన్ తరపున జరిగిన కార్యక్రమంలో సంఘ నాయకులు ఎర్రజెండా ఎగరవేసి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థానిక పంచాయతీ కార్యాల యం వద్ద సర్పంచ్ గురుమూర్తి ఉమా కరుణ పతాకాన్ని ఆవిష్కరించి పారిశుద్ధ్య కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో రిక్షా కార్మికులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న యాసం చిట్టిబాబు జెండా ఎగరవేసి రిక్షా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చిట్టిబాబును వర్షా కార్మికులు పూలదండలతో సత్కరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తాం : యార్లగడ్డ



**గన్నవరం, మే 01, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కులమత రాజకీయాలకతీతంగా సామాజిక పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో గురువారం ఉదయం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వద్దకు వెళ్లిన యార్లగడ్డ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల సొమ్మును పెంచిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ప్రజలందరూ ఆయనకు అండగా ఉండాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లా ఆనంద్, గ్రామ సర్పంచ్ వరి శ్రీదేవి, నబిగాని కొండ, సాంబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు శుభాకాంక్షలు

### ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మే 1, మేజర్ న్యూస్:** పట్టణం పాత బస్టాండ్ సెంటర్‌లో గురువారం మే డే సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ మున్సిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి కూటమి నేతలు, కార్మిక సోదరులతో కలిసి జెండాను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసింది. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు. కార్మిక, కర్షకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడం ప్రస్తుతం అత్యంత అవసరం. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు,లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించాం. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**జగ్గయ్యపేట మే 1 మేజర్ న్యూస్:** పట్టణంలో ఆర్టీసీ డిపోలో సిపిఐ జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఉచిత ఇసుకవిధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడింది. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా వుండాలన్న ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా



మారింది అని అన్నారు. పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు..అయితే గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైంది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ.. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయి అని అన్నారు. కూటమి ప్రభుత్వం కార్మిక లోకానికి అండగా వుంటుంది". అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జూనబోయిన శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉంది




**గన్నవరం, మే 1, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో మృత భాషగా మారుతున్న మన మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానికులు వేములపల్లి ఉమామహేశ్వరరావు (బోస్) తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన తెలుగు తల్లి విగ్రహాన్ని బుధవారం రాత్రి యార్లగడ్డ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారందరికీ తెలుగు తల్లి అమ్మలాంటిది అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు తల్లి ఆత్మ శోభించిందని పేర్కొన్నారు. విదేశీయులు సైతం మెచ్చుకున్న తెలుగు భాష ప్రస్తుతం కనుమరుగయ్య పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రోపది ముర్ము, మాజీ రాష్ట్రపతులు రాంనాథ్ కోవింద్, అబ్దుల్ కలాం, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులంతా మాతృభాషలోనే చదువుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకున్నారని తెలియజేశారు.

జపాన్, చైనా తదితర ప్రపంచంలోని చాలా దేశాల ప్రజలు మాతృభాషలోనే మాట్లాడుతారని కానీ మన తెలుగు వారు మాత్రం ఇంగ్లీషులో మాట్లాడటం బాధాకరమన్నారు. మాతృభాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి తెలుగుకు పూర్వం వచ్చేలా కృషి చేయాలని కోరారు. పాఠశాల లో తెలుగుతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు చేసిన బోస్ ను అభినందించారు. ఈ సందర్భంగా బృంద నృత్యం లో గిన్నిస్ బుక్ లో స్థానం సాధించిన లిఖిల సిరి, విభిన్న అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యార్లగడ్డ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమాదేవి, టీడీపీ నాయకులు గూడవల్లి నరసయ్య, సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, మాదల నాని బాబు, కోనేరు సందీప్, బండి నాని తదితరులు పాల్గొన్నారు.

## తీర గ్రామాలకు ఉచిత తాగునీరు సరఫరా



**నాగాయలంక మేజర్ న్యూస్:** వేసవి నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉచిత తాగునీరు సరఫరా చేశారు. గురువారం నాగాయలంక మండలం పాత ఉపకాలి, సంగమేశ్వరం గ్రామాలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తమ తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రతిభావంతులకు సన్మానం జరిగింది. ప్రతి నెలా ఒకటవ తేదీన జరిగే సమిష్టి వేడుకలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన బత్తుల బ్యూలా పాలవెల్లి (575), జి.శశికళ (574)లను వాకర్స్ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. పాలవెల్లికి రూ.5వేలు, శశికళకు రూ.మూడు వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఆదర్శ రైతు పుట్టి ఆదినారాయణను సన్మానించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా పార్కులో పనిచేసే సాలా నాగరాజు, కైలా శ్రీనివాసులకు ఉపాధ్యాయుడు షేక్ రఫీ ఘోరి నూతన వస్త్రాలు బహూకరించారు. ఆయా కార్యక్రమాల్లో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అడపా గురవయ్య, కైతేపల్లి దాస్, జివి.తాతారావు, దుట్టా శివరాం ప్రసాద్, మత్తి రాంబాబు, ఎ.ఎ. రాజారావు, కోడూరు వెంకటేశ్వరరావు, ఉప్పల సాంబశివరావు, అంబటి బసవ శంకరరావు, యన్నం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు బహూకరణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కార్మిక దినోత్సవం సందర్భంగా చల్లపల్లికి చెందిన వ్యాపార ప్రముకులు, విజయా అయిల్ కంపెనీ అధినేత దింటకుర్తి శ్రీరంగనాయకులు (రంగారావు) దాతృత్వంతో పంచాయతీ కార్మికులు 55 మందికి నూతన దుస్తులను బహూకరించారు. రంగారావు కుమారుడు దింటకుర్తి రవికుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి చేతులమీదుగా పారిశుధ్య, వాటర్ వర్క్స్, కార్యాలయ సిబ్బందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవో పివి. మాధవేంద్రరావు, వేముల శ్రీనివాసరావు, హరి తదితరులు పాల్గొన్నారు.



## మే డే పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ హక్కుల సాధనకై శ్రమజీవులు ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని అన్ని గ్రామశాఖల్లో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖల కార్యదర్శులతో కలిసి ప్రసాద్బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. చల్లపల్లి విద్యుత్శాఖ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన అనంతరం ప్రసాద్బాబు మాట్లాడుతూ, 1886లో 8గంటల పనిదినం కోసం కార్మికులు రక్తతర్పణ చేసి 138 సంవత్సరాలు గడిచాయన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. పాలకుల విధానాలకు వ్యతిరేఖంగా, దోపిడీ వ్యవస్థ రద్దుకోసం ఉద్యమించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి, హనుమానుల రాణీకుమారి, ఉప్పాల సాంబశివరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, కొల్లూరి శ్రీధర్, మల్లుపెద్ది రాజా, ఆర్ఎంపీ శేషు తదితరులు పాల్గొన్నారు.

## పింఛనుదారులకు 'సాంకేతిక' భరోసా



**నందిగామ, మే 1, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, సచివాలయ సిబ్బంది తో కలసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు.ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం రెండవ వార్డు మార్కెట్ యార్డు సమీపంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు. అదే విధంగ్గా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు.



## సైనికుడిలా తంగిరాల ప్రభాకర్ రావు పని చేశారు

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మే 1, మేజర్ న్యూస్:** పట్టణం లోని మధిర ఆర్చి రోడ్డులో కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు తంగిరాల ప్రభాకర రావు జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్, కూటమి నేతలతో కలిసి 75వ జయంతి సందర్భంగా ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నాన్న ప్రజాక్షేత్రంలో అనునిత్యం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు శ్రమించే వారిని న్యాయవాదిగా బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఎంపీపీగా జడ్పిటిసిగా శాసనసభ్యులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో తొలి అడుగు అయ్యారని, పేద విద్యార్థులు ఎప్పుడు చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అనునిత్యం పరితపించే వారిని సూర్యచంద్రులు ఉన్నంతకాలం నాన్న తగిరాల ప్రభాకరరావు నియోజకవర్గ దేవుడు దేవినేని వెంకటరమణ నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉండిపోతారని తెలియజేస్తూ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఉచిత వాసవీ వృద్ధాప్య పెన్షన్స్ పంపిణీ




**నందిగామ, మే 1, మేజర్ న్యూస్:** వాసవీ వృద్ధాప్య పెన్షన్స్" పంపిణీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో కుటుంబానికి 500 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు 5000 పంపిణీ చేశారు. వాసవి మార్కెట్ వాస్తవ్యులు నందనపాటి ఆదినారాయణ కృష్ణ కుమారి ను స్మరించుకుంటూ వారి అల్లుడు-కుమార్తె శ్రీ మహంకాళి మస్తాన్ రావు ధర్మపత్ని భాగ్యలక్ష్మి, మనవళ్ళ సౌజన్యంతో అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు, 36 సం.లుగా అయ్యప్ప స్వామి వారి మాల ధరించి స్వామి వారి కృపకు పాత్రుడైన గురు స్వామి, అయ్యప్ప సేవా సమితి ద్వారా గత 15 సం.లుగా వేసవి కాలంలో చలివేంద్రం నిర్వహిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న నిరంతర సేవ కుడు, శ్రీ మహంకాళి వెంకన్న గురు స్వామి చేతులమీదుగా పంపిణీ జరి గింది. తదుపరి ఆర్యవైశ్య సంఘం తరపునసాయిబాబు శాలువాతో సత్కారించారు.

## సుదీర్ఘంగా గుడ్లవల్లేరు మండల పరిషత్తు సమావేశం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపిపి కొడాలి సురేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఎంపిడిఓ టి. విజయసారధి పర్యవేక్షణలో మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సభ ముందుంచారు. మండల పరిషత్తు సమావేశంకు హాజరుకాని అధికారులకు మెమోలు జారీచేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య శాఖలు సమన్వయంతో మండలంలో సంపూర్ణ అవగాహన చేయడానికి సంకల్పించారు. అలాగే పామోలివ్ సాగుకు మండలం అనుకూలంగా వుందని, రైతులు ముందుకు రావాలని హార్టికల్చర్ అధికారి కోరారు. వెటర్నరీ, పోలీసు, పంచాయతీ రాజ్, విద్య, ఎక్సైజ్, స్త్రీ శిశు సంక్షేమం, ఎన్ఆర్జీఎస్, వెలుగు డిఆర్డీఏ, హౌసింగ్, ఇరిగేషన్, డ్రైనేజీ, విద్యుత్ అధికారులు శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై, ఎంపిటిసిలు, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, పెంజంద్ర సర్పంచ్ రేమల్లి తాతబ్బాయి తదితరులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికర సమాధానాలు తెలియచేసారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.లోకరాజు, ఏఓ ఇమ్రాన్, ఏఇ నాగేశ్వరరావు, ఎసిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ వాణి, హౌసింగ్ ఏఇ సురేంద్ర, ఆర్డబ్ల్యుఎస్ ఏఇ రూపేష్, ఎపిఓ స్ఫూర్తి, ఎంఇఓ గోపాలరావు, ఎపిఎమ్ పాండురంగప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీవీణ, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించటమే ఎన్డీయే ముఖ్యోద్దేశ్యం







**ఫించన్ల పింపిణీలో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్**

**17వ, 18వ డివిజన్లలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పింపిణీ**

**ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఫించన్ సొమ్ము అందజేత**

**సబ్ వే కానీ అండర్ పాస్ నిర్మించే విధంగా కృషి**

**రాబోయే రెండు మూడు నెలల్లో కృష్ణలంకలో సమస్యలు పరిష్కారం**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రతిపక్షంలో వున్నప్పుడు సమస్యలపై ఏవిధంగా పోరాడామో...అధికారంలో వచ్చిన తర్వాత ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాము. ప్రజా సమస్యలు పరిష్కరించటం ఎన్డీయే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. తూర్పు నియోజకవర్గం రాణి గారితోటలో 17వ, 18వ డివిజన్స్ తో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఫించన్ సొమ్ము రూ.4 వేల రూపాయలు అందజేశారు. ప్రతి నెల ఒకటో తారీఖు ఫించన్ సొమ్ము మొత్తం అందుతుందా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపి కేశినేని మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కృష్ణలంక ప్రాంతంలోని డ్రైనేజీలు, రోడ్లు, పార్కులు, స్కూల్ గ్రౌండ్స్ ఆధునీకరించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇటీవల వరదలు సంభవించినప్పుడు వరద నివారణకు వాల్వులు పనిచేయలేదు. ఆ సమస్య పై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అలాగే రాణి గారి తోట దగ్గర వున్న హైవే క్రాస్ చేయటానికి ప్రజలు పడుతున్న ఇబ్బందిని తొలగించేందుకు నేషనల్ హైవే అధారిటీతో కలిసి సబ్ వే కానీ అండర్ పాస్ నిర్మించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రెండు మూడు నెలల్లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ఈ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా ఫించన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే విడతల వారీగా కాకుండా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు. జగన్ కు వెయ్యి రూపాయలు పెంచడానికి విడతల వారీగా ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. ప్రతి నెల ఒకటో తేదీ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావారణం నెలకొంటుందన్నారు. ప్రజల ఏ నమ్మకంతో అయితే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్నినిలబట్టే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఫించన్ల పెంపు, అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించటం జరిగింది. అలాగే ప్రతి ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఇచ్చే తల్లికివందనం పథకం మే నెలాఖరు నుంచి, మహిళలకు ఉచిత బస్సు పథకం జూలై నుంచి అమల్లోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొప్పోలు శ్రీనివాసచౌదరి, 18వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు వేముల దుర్గారావు, 17వ డివిజన్ పార్టీ అధ్యక్షురాలు రాయి రంగమ్మ, 18వ డివిజన్ సెక్రటరీ తలపాటి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ కె. నాగలక్ష్మి, మాజీ కార్పొరేటర్ సిద్దెం నాగేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు పగడాల వెంకటేశ్వర రెడ్డి, బూత్ కన్వీనర్లు అంబటి కాశీ, వేజర్ల కాశీ,వేల్పుల విజయ, కొప్పోటి శ్రీనివాసరావు లతోపాటు ఎన్.డి. యే కూటమి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ తీర్చిదిద్దటమే ఎన్డీయే కూటమి లక్ష్యం

**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలందరీ సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆరోగ్య సంరక్షణ కూడా ఎన్డీయే కూటమి లక్ష్యమని..ఆ విధంగానే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తిరువూరు టౌన్ 5వార్డ్ అధ్యక్షుడు వేముల ఏడుకొండలు తన కుమార్తె వేముల హేమలత వైద్య చికిత్స నిమిత్తం తక్షణ ఆర్థిక సాయంకై లెటర్ ఆఫ్ క్రెడిట్ కోసం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సాయంతో ఆర్జీ పెట్టుకున్నారు. మంజూరైన రూ.3 లక్షలరూపాయల ఎల్.వో.సి పత్రాన్ని వేముల ఏడుకొండలకు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపి కేశినేని శివనాథ్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు), తిరువూరు పట్టణ 15వ వార్డ్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, తిరువూరు తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ హుస్సెన్, తెలుగుదేశం నాయకులు వేముల చక్రవర్తి పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్లో ప్రజల్లోకి ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

**విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం రాత్రి పటమట రైతు బజార్ వద్ద గల అన్న క్యాంటీన్ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వేసవి కాలం మొదలవడంతో మధ్యాహ్నం అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు షెడ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్న కాంటీన్ లో ఆహారం సేవించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

# సముద్రంలోకి వృధాగా పోతున్న కృష్ణానది జలాలు



**భవిష్యత్తులో అమరావతి రాజధానికి నీటి కష్టాలు తప్పవు**

**ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కృష్ణా జలాల వృధానీ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి**

**రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు గౌడ్**

**విజయవాడ మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో తాగడానికి చుక్క నీరు కూడా ఉండదని దానికోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోని కృష్ణానదిపై చెక్ డ్యాములు నిర్మించాలని కూటమి ప్రభుత్వానికి రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు గౌడ్ గురువారం ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రకాశం బ్యారేజ్ నుండి కొన్ని లక్షల క్యూసెక్కులు కృష్ణానది జలాలు వృధాగా సముద్రంలోకి పోతున్నాయని, వాటిని నిలుపుదల చేసే విధంగా ప్రణాళిక బద్దంగా ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని నీటి నిలవలకు కావలసిన ప్రతిపాదకను సిద్ధం చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత జనాభా నిష్పత్తి పెరిగింది కానీ నీటి వనరులు సమృద్ధి ఏమాత్రం పెరగలేదని, రాష్ట్రం విడిపోయినా నాటి నుండి నేటి వరకు గత, ఇప్పటి ప్రభుత్వాలు నీటి నిల్వలు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. అమరావతి రాజధానిగా ఎన్నో కొత్త కంపెనీలు మరెన్నో నిర్మాణా పనులు జరుగుతున్నాయని, రాజధానిగా విజయవాడ భవిష్యత్తులో పెద్దనగరంగా ఉండబోతుందన్నారు. తాగునీటి అవసరాలు కూడా పెరుగుతాయి, ఇబ్బందులు పడకుండా ఉండాలి అంటే ఇప్పటి నుండే ప్రతినీటి బొట్టును కాపాడుకోవాలి లేదంటే తాగడానికి గుక్క నీరు కూడా దొరకదు వాటర్ బాటిల్ 100 నుండి 200 వరకు ఖర్చు పెట్టాల్సి వచ్చే పరిస్థితికి వస్తుంది అందుకోసం కృష్ణా నదిపై చెక్ డ్యామ్లు నిర్మించాలని కోరారు. విజినరీ విజనరీ అంటూ భవిష్యత్తు తరాల గురించి ముందుగా ఆలోచించే నారా చంద్రబాబు తాగునీటి సమస్యలపై రాబోయే తరాలా కోసం ఎందుకు ఆలోచన చేయడం లేదని అన్నారు. ఢిల్లీలో మోడీని కలిసి చాలాసార్లు మెమరండాలు అందించామని ఈ విషయంపై ఆయన కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. పార్లమెంట్ లో ఈ విషయంపై మన రాష్ట్ర ఎంపీలు గళం విప్పాలని, మౌళిక సదుపాయాలు అయ్యే పూర్తి ఖర్చును కేంద్రం భరించేలా తీర్మానం చేయాలన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయంలో మోదిని కలిసి వినతి పత్రాలు అందించామని ఈ విషయంపై ఆయన కూడా సానుకూలంగా స్పందించారని శివనాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. రాష్ట్రానికి వస్తున్న "మోదితో" మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సంప్రదింపులు చేసి సముద్రంలోకి వెళ్తున్న నీటి వృధానీ నివారించి లక్షలాది మంది కుటుంబాలకు, వ్యవసాయం, తాగునీరు సమస్యల పై ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999